


కుంటికాలు దొంగపాపడు వొంటి పక్షి. పాపడిమొగం దొంగమొగానికి మల్లేవుంటదని సానామంది పాపణ్ణి దొంగపాపడంటారు. దొంగమొగాలకి పెళ్లిళ్లు కావు; పెళ్లేగాంది పిల్లలు ఎటుకు యాణ్ణుంచి వొస్తారూ? మొదలు పాపడికి నా అనేవోళ్లుంటమే పెద్ద అనుమానమైనయిసయిం. అసలు పాపడు ఏ జనమలోనో బహు పాపం చేసుకునుంటాడు. అందుకే వాడ్డి దొంగమొగం.

కుంటికాలు పాపడి కడుపు కొట్టింది. మరి ఎప్పుడేం పాపకరమం జేసుకుంటే ఏ దేవుడేం ఆ కాలు కొత్తా అట్టజేసి పొయ్యాడో-మొత్తానికి అదేదో జబ్బులో తన కాలు కొత్తా కొటికికూటికి కొఖుండా పడిపోయిందని సెప్పుకుంటాడు పాపడు.

ఆ వూరి బజార్లో తింటానికి కొత్తే వన్నా దొరుకుద్దేమోనని కుంటికాలు యీడ్చుకుంటా పద్దాకా మలుపులన్నీ తిరుగుతా వుంటాడు పాపడు. తనది దొంగమొగమని అరీరు సెప్పుకుంటుంటే సానా సార్లయిన్న పాపడు ఎందుకయినా మంచిదని పైకండెవాతో మొగం సానామటుకు సాటుసేసుకుని తిరుగుతా వుంటాడు అటిటు బిత్తరచూపులు సూసుకుంటా.

ఓనాడు సందెసీకట్లో ఎంకటసుబయ్యగోరి యింటి ముంగలగా కాలుయీడ్చుకుంటా ఎల్తుండాడు పాపడు. అప్పటిదాకా మూసుకునుండ తలుపు పెటేమని తెరిసి తుస్సుబుస్సు మంటా గుమ్మంలోంచి తల బయిటికిబెట్టి ఒక కేమయిన సీదరించుకుంటుండెది ఎంకటసుబ్బయ్యగోరి పెళ్లాం సీతామా లచ్చుమమ్మగోరు.

ఈవుమీద సరిచి లేపినట్టు సీతామాలచ్చుమమ్మ దూకుడుకు ముంగల కొత్తే అదిగి పడ్డా ఎంటనే తెప్పరిల్లుకుండ పాపడు 'పాండంటి కాపరానికి ఏం సిక్కులొచ్చి పడ్డయ్యో' అనుకుండాడు మా లచ్చుమమ్మను కొత్తే నిదానంగా సూసి.

"ఎవర్రా పొయ్యేది?" అంది మా లచ్చుమమ్మ బరిసె యిసిరేసినట్టు.

"నేనేలే దొర్సానమ్మగోరూ, పాపణ్ణి." అన్నాడు పాపడు కొత్తే అరుగు దగ్గిర కొస్తా.

"మీద కొస్తావేం కాస్త దూరానచావు- అయినా అసలీ మనిషితో ఎట్టా కాపరం చెయటం? రామరామరామ ఓ పెళ్లాం, పిల్లలూ, కొంపా గోడూ - అసలు ఏదీ పట్టించుకోకుండా తుడిచేసుకుపోతుంటే నా బొంద నేనేం వెలగబెట్టనూ యీ కొంపలో? వుదోగ్యం సద్యోగం లేకబోయినా వూహా ఆ వీధులన్నీ ఆ పాడుం ముక్కేసుకుని బలాదూరు చుట్టి రామంటే సరి అదే మనకు యిహం, పరం! వూళ్లో వాళ్లేం కాపరాలు చేసుకోటంలా? వాళ్ళకూ పెళ్లాం బిడ్డల్లేరూ? అవ్వ, ఎవళ్లన్నా వింటే యిట్టే నవ్విపోతారు! యింటికొచ్చేసరికి అన్నీ అమరిగ్గావార్చి సిద్ధంచేస్తే బ్రున చిది, శ్రే వుమని శ్రేణ్ని శతకాలు వల్లించుకుంటూ పవళించేసరికి జన్మలు తరించిపోతుండె! వూఁ, వారుస్తారు సిద్ధంగా! ఒక్కటంటే ఒక్క పదార్థం యింట్లో మంటబెట్టరు, తింటానికి అన్నీ వొర్రగావుండాలి! బొందమీద ఇంత బెల్లంగడ్డ పారేసిపొమ్మని వారంరోజుల్నుంచి కోడై కూస్తున్నా, ఏదీ?" అనావజాన ముంగలంలో పేలాలు ఏపినట్టు పెటపెటలా డిస్తుండది మా లచ్చుమమ్మ.

"పుల్చులో బెల్లం పడకబోతే దాని రుసే పోయె!" అన్నాడు పాపడు బెల్లం మాట యినేతలికి.

"ఎవర్రా నువ్వా చుంచుకు మల్లే అక్కణ్ణుంచున్నావూ చీకట్లో కనపడకుండా?" అన్నది మా లచ్చుమమ్మ పాపణ్ణి అప్పుడికప్పుడు సూసినట్టు.

"నేను పాపణ్ణి గదటండి దొర్సానమ్మగోరూ." అన్నాడు పాపడు.

"పాపం బద్దలయినట్టే వుంది - ఒరేయ్ పాపడూ?" అన్నది మా లచ్చుమమ్మ పాపణ్ణి నిలువునా చూస్తూ.

"యీతే వుండా దొర్సానమ్మగోరూ." అన్నాడు పాపడు మనిషి నిలదొక్కుకుంటా.

"యీయాయ నేతున్నా కనుపించారుట్రా నీకూ?"

"యీయి నెవురండి దొర్సానమ్మగోరూ?" అన్నాడు పాపడు.

"నా బొందా నీ బొందా - మా వారు ఎక్కడన్నా కనుపించారుట్రా?"

"అబ్బే, అగుపిస్తే సెప్పనంటండి దొర్సానమ్మగోరూ?" అన్నాడు పాపడు.

"ఎక్కడన్నా వూరేగనీ - యిదిగో పాపడు, పాపడూ నీకు వుణ్ణెముంటుంది కొస్త ఆ వెంకటస్వామి కొట్టుకెళ్లి ఓ సవాపావు బెల్లం మీ అయ్యగారి పేరుచెప్పి తెచ్చిపెడ్తావుట్రా?"

"అబ్బే, అదెంత పనండి దొర్సానమ్మగోరూ యిమానం ఎల్లినట్టు ఎల్లిరానూ."

సీతామాలచ్చుమమ్మ బెల్లంకోసం గుమ్మంలో అటనే కూకుండది.

"ఈ శూద్రసుభన్నాసివాళ్లనంతా బతిమాలాల్సిన ఖర్మం పట్టిందంటా? పులుసులోకి బెల్లంలేకబోతే యీ అడ్డమైన అంటపశులా యిహదికూ-అవ్వ వెంకటసుబ్బయ్యా తండ్రీ-" అంటూ తపన పడ్తుండ మా లచ్చుమమ్మ యింకూసేపిట్లో పాపణ్ణి సూసింది.

"ఏమిరా యిచ్చిచచ్చారుట్రా బెల్లం- ఏదీ చూద్దాం-అదేమిటిమీద పడ్తాడా ఏం ఖర్మ-అక్కడ కిందపెట్టిచావు-యిదేమిటే బరువేలేదేం! ఎంతదిరా యీ బెల్లం?" అంది సీతామాలచ్చుమమ్మ పాపడు తెచ్చిన బెల్లం చేతికి తగిలే తగలంగానే అటనే దిగజారిపోతూ.

"ఎంకటసామిఁ యిచ్చింది అటనే తెత్తినిగా!" అన్నాడు పాపడు సేతులు పైకిలేసుకుంటా.

"ఎంతని చెప్పి యిచ్చాడ్రా వెంకటస్వామి?" అంది సీతామాలచ్చుమమ్మ వూపిరి బిగబట్టి.

"తవురు చవాపావు తెమ్మంటరీ అయిన చవాపావు తూసియిచ్చే, యింతలో ఏమయిద్ది?" అన్నాడు పాపడు.

"అయ్యో యిక నేనేం జేతునూ - యిది సవాపావు బెల్లంట్రా దొంగపక్షీ? అసలు పొట్లం అట్టాకట్టివుంటేనే అనుకున్నా ఖర్మ కాలిందని! ఎంత తిన్నాడో ఏమో! కొరికి తిన్నాడా ఏమిటి ఖర్మ? ఎంగిలి ముంగలం-

(21-వ పేజీ చూడండి)

# దొంగ మొహం

(16-వ పేజీ తరువాయి)

అయ్యొయ్యొ నేనేం జేతునూ! పుణ్యానికిపోతే పాపమెదురైనట్టు వీధిలోకి రాంగానే యీ దొంగమొహంపక్షి ఎదురైనాగు. అయ్యొయ్యొ భగవంతుడా - యిదిగో వారు రానే వొచ్చారు సమయానికి - ఏం వొస్తే ఏం లాభం అంతా భగ్గున మండిపోయినాక? అసలు యింటోనే వుంటే నాకీ ఖర్మ ఎందుకు వచ్చుండీ - ఏమండీ చూశారా యీ అన్యాయం? పులుసులోకి యింతంటే యింత బెల్లమ్ముక్క లేకపోతే యీదరిద్రపక్షి యిట్లా వీధిగుమ్మందగ్గిర కనుపిస్తే పోనీగదా అని కొట్టుకువెళ్లి మీ పేరు చెప్పి సవాపావు బెల్లం తెచ్చిపెట్టిపొమ్మన్నా - ఆ తెచ్చిందేంతో మీరే విచారించి యీ కాపరం యీదుకోండి, నా దార్న నేను నెత్తిన కొంగేసుకుని ఏ కాశో రామేశ్వరమో వెళ్లిపోతా -" అన్నది సీతామాలచ్చుమమ్మ ఎంకటసుబ్బయ్యగోరు లోనకి వచ్చీ రాకతలికే.

లోనకొచ్చిన ఎంకటసుబ్బయ్యగోరు అటనే కూసేపు కళ్లు మూసుకు నిలబడి - ఎల్లి నడవ తంబానికి జారగిలబడ్డ మాలచ్చుమమ్మనూ చిత్తరనూపులు నూత్తుండ పాపణ్ణీ ఒక్కతుణం పరకాయించి నూశాడు.

"యిదిగో, నువ్వు కాశీరామేశ్వరాలు గనక వెళ్లదల్చుకుంటే మంచిరోజు చూసి అట్లాగే రైలెక్కించి వస్తాగానీ-అయినా ఎప్పుడు చూసినా యీ పులుసులోకి బెల్లాలు లేకపోవటమేమిటీ మరీ యిదిగా వుంది నీతో? యిహ ఎన్నాళ్లుబోయినా కాపరం యిట్లాగే సాగించదల్చుకున్నావా ఏమిటి? ఎప్పుడు చూసినా ఏ మెరపకాయతోడిమో తక్కువయిందని నడిబజాల్లోకొచ్చి గంట మోగించందిగాన్ని నువ్వు వంట చెయ్యవా ఏమిటి ఖర్మా?" అన్నాడు వెంకటసుబ్బయ్యగోరు సిరాగ్గా.

"ఎన్ను రైలెక్కొచ్చి వీధులన్నీ తిరిగి మీరే గంట మోయించిరండి - అక్కా ఎవరన్నా వింటే యిత్తే నవ్విపోతారు - ముందా సవాపావు బెల్లం సంగతేమిటో విచారించండి తరవాత లోపలకొచ్చి వొలకపోద్దురుగాని. అంది" మా లచ్చుమమ్మ తంబంకొణ్ణుంచి.

ఆ బెల్లం ఎంతరా పాపడూ?" అడిగాడు ఎంకటసుబ్బయ్యగోరు.

"చవాపావు యిచ్చారని యింటాకనే దొణ్ణావమ్మగోర్తో సెప్పానండి దొరా -"

"నిజం చెప్పు."

"తూకం ఏపియ్యండి దొరా."

"పొట్లం సహం విప్పివుంటే యింకా తూక మేమిటి నా బొందా -" అంది మా లచ్చుమమ్మ తంబంకొణ్ణుంచి.

"అ దెందుకయిందో దొరా-" అంటున్నాడు పాపడు - ఎంటనే పాపడి యీపు మీన పెట్టీపెటీమంది వరస వరసన ఎంకటసుబ్బయ్యగోరి సెయి.

వరసనాట్నుంచి వూళ్లో సానామంది జనానికి పాపడిమొగం అచ్చంగా దొంగ మొగానికి మళ్లే అగుపించింది. కొన్నాళ్లకి అనుకుండాడు పాపడు తన మొగం దొంగ మొగాని మళ్లే వుండడని.

* * * *

ఓనాడు కొలు లాక్కుంటూ వూరు పివరున్నండ లంబాడి కొట్టు దగ్గిరికి సేరుండాడు పాపడు.

"ఒరేయ్, ఒరేయ్ రాములూ దొంగపాపడు వొస్తున్నాడ్రోయ్." అంది సుబ్బులు రాములుకు కన్ను మలుపుతూ తన సేతిలో బెల్లపులడ్డు వెనక్కి దాసుకుంటూ.

"పసిపట్టిన ట్లొచ్చాడే పీడుంపతెగా!" అన్నాడు రాములు తన లడ్డును రెండు చేతుల్లో కప్పిపెడ్తూ.

కొట్టుమీన తంబాలసాటున కూకుని నిక్కినిక్కి నూత్తుండ పిల్లకాయ రాముల్ని, సుబ్బుల్ని సల్లగా ఓనూపు నూసివొచ్చి ఆళ్లకి కొత్తె అసంటగా కూకుండాడు పాపడు మొగమ్మీనకి కండవాలాక్కుంటూ.

సుబ్బులు రాములు కళ్లు నూసింది. రాములు ఓరగా పాపణ్ణి నూసి సుబ్బులుకు కన్ను మలిపాడు. తన లడ్డు తీసితింటూ. కొత్తె రాములుకు దగ్గరగా జరిగి పాపణ్ణి నూసీనూడనట్టు లడ్డు తీసి పంటికొడికి పోనిచ్చింది సుబ్బులు.

"ఒరేయ్ నీకు డబ్బు లెక్కడివిరా రాములూ?" అంది సుబ్బులు మెల్లిగా.

"మా నాన్నకు తెలియకుండా తెచ్చా అణా" అన్నాడు రాములు మెల్లిగా.

"తెలుస్తే చంపట్రా మీ నాన్న?" అంది సుబ్బులు.

"బలపం కొనుక్కున్నానంటా" అన్నాడు రాములు.

"ఒరేయ్ కానీకి ఒక్క బలపంగదా యింకా ముక్కాణీ ఏంచేశావని మీ నాన్న అడుగుతే?" అంది సుబ్బులు.

"నాలుగు బలపాలు కొనుక్కున్నానంటా" అన్నాడు రాములు.

"బలపాలు ఏవంటే?"

"అనడుగా."

"అంటే?"

"అంటే బళ్ళో దస్తరంలో పెట్టుకుంటే ఎవరో ఎత్తుకుపోయినారంటా."

"అంటే వీపు చెళ్ మంటుంది."

"ఏమందులే. అంటే మా అమ్మ వుందిగా. హుఁ, మా అమ్మ లేకపోతేనే అణా తీసుకురాకేం!"

"ఒరేయ్ తెలియకుండా డబ్బులు తీసుకురావటం దొంగతనం కాదుట్రా?"

"ఆ దొంగతనమే గానీ, కోమటి అక్కమ్మ అప్పాజే లడ్డుకడ్తుంటే నోరూరిందే సుబ్బులూ-నీగ్గూడా తెచ్చిపెట్టాను గామ్మ పాపం?" అన్నాడు రాములు లడ్డు చప్పరిస్తూ.

"అవున్రా రాములూ బలే రుచిగా వుంది లడ్డు! యీసారి నేనూ అణా తెస్తే నీకూ లడ్డు పెడ్తాగా! ఒరేయ్ చూడ్రా నా లడ్డు యింకా వేడిగా వుంది." అంది సుబ్బులు రసం చీకుతూ.

"ఎహెపో నా వొంటికంతా రాస్తున్నావు-చొంగంతా" అన్నాడు రాములు.

"చొంగ కాదురా, పానకంరా!" అంటున్నది సుబ్బులు నవ్వుతూ.

"ఏం పానకమో మోచేతిదాకా కారుతున్నది-" అంటున్నాడు రాములు.

వడదెబ్బ తిన్నవోడికి నీలగాలి తగిల్నట్టు కడుపు కాక మీన ముసుగేసు కూర్కుండ పాపడిముక్కుకు అదేమయిన బెల్లప్పాకం వాసనా సెవులకు సప్పరింతలూ గాటుగా తగిలేతలికి దప్పికకు తట్టుకోలేక పగ్గాం తెంచుకుపడ్డ గిత్తకి మళ్లే గబిక్కిన లెగిసొచ్చి రాములూ సుబ్బులకు ముంగల నిలబడ్డాడు రొప్పుతా నోటెంట నీలు గారుస్తా.

"కొత్తె ముక్క పెడ్తే తప్పేట్రా?" అన్నాడు పాపడు కళ్లు మెరుస్తా.

వూఁ-" అన్నాడు రాములు.

"అమ్మ-" అంది సుబ్బులు.

తెలవకుండానే కొట్టుమీన్నుంచి దూకిన దూకటం సందుమలుపునబడి అరుస్తా లగెత్తారు రాములూ సుబ్బులూ ఎనక్కి తిరక్కుండా.

"ఏందిరది పాపడూ?" అన్నాడు బజార్న పోయే రాగవయ్య.

"పిల్లవెంటపడ్డాడూ." అన్నాడు బజార్న పోతుండ బసవయ్య.

"పసిపిల్లలు భయపడి పరుగెత్తుతుంటేను!" అన్నాడు బజార్న పోతుండ కనకయ్య.

"ఎహె దొంగమొగాన్ని లంబాడికొట్టో పడేదాకా ఓ పోటు పొడవండనె చూస్తారు?" అన్నాడు ముల్లుగర్రతో పొలంబోతుండరాం కిట్టమ్మ.

* * *

ఆనాడు పాపడివొళ్లు కొంకతగిల్నట్టు గుంది. లంబాడికొట్టు మీనగోడకు అదుము కుని కండవా కప్పుకుని కొత్తెకొత్తె వొను కుతా ముడుసుకూక్కుండాడు. బయట ఓ పక్క నెలవంక పొడిసి ఎన్నెల అగుపిస్తుంటే యింకో పక్కనించి మేగాలుకమ్మి గాలి యిసుర్లో వానతుప్పర పడ్తుండది.

తన బతుకు మదనష్టకంగా వుండను కుండాడు పాపడు. యీ పెపంచకంలో రెక్కలిర్సుకుని కట్టపడే వోడి బతుకే అంతంతమాత్రం; యింగకుంటిపచ్చితన బతు కింకెట్టుండాల? అమ్మ బతికుంటే ఇప్పుడు తనకి ఎట్టున్నేదో? అమ్మ బతికుండప్పుడు తనకొలు యింకా. పడిపోలా మార్కెట్టులో కూల్నాలిసేసుకుని బీడీముక్క గిడీ ముక్కకు కొణీ, అర్ధణాపోయినా దినానికి అర్ధరూపాయో పదణాలో అమ్మ సేతిలో పెట్టేవోడు తను. అమ్మ దొగ్గిలాకు పుల్సు కూర ఎంత కమ్మగా సేసేది! కొరం మెకు కులు పెటినాక డుపునిండేది. పుంచపచ్చి యాడుందో! నా పెల్లి కని-మరి ఎట్ట కూడబెట్టిందో ఏమో యిరవై రూపాయిబిల్లలు దారంసంచీలో గట్టిగాకట్టి యాడోనూక్లో పెట్టిందంట! అట్నె కొత్తా ఎలికలు యీడ్సుకుబోయి నయ్యని ఓనాడు లబలబమంది. సేసింది తెలివితక్కువ పనయితే ఏడవటం దేనికని నేనంటే యినకనే పోయిందిగా? యింగ అటనే రాలిపోయింది నా పెల్లి కాలేదను కుంటా. పోటమే మంచిదయిందిలే - ఒక టికి రెండు పానాలు అడుక్కుదింటా మాట్టం దేనికి? అయినా అమ్మ ఏమూర్తాన పోయిందో ఆనాట్నుంచే తను దిక్కులేని పచ్చయిపోయినాడు. తన కాలు పడి పోయింది. కాలు పడిపోకుండా ఎసువంటి వైద్దికం సేత్తే నయమవుద్దో వైద్దికుడికి తెల వాల్చిందేగాని తనకెట్ట తెల్సుద్ది? యింతకీ తన మొగమ్మీన ఏందో రాసుండది. అట్ట రాసుండక నేబోతే పెతోరూ తన మొగం కల్లి అట్టెందుకు నూత్తారూ? అనుకుంటా కొకరిచ్చి వుమ్మేసి, కండవాయింకొత్తె బిగలాక్కుని వొనుకుతా కూకుండాడు పాపడు.

ఈదురుగాలి కొత్తె తగ్గి వాన జల్లు సాగింది. నెలవంక మబ్బుల్లోకి దూరి అటిటూ లగెత్తుండది. ఎవురో కర్ర పొటవు మీన వొంగిపోయి వొనుకులు పక్కడొంక మలుపుతిరిగి సల్లగా రాటం సాపంగా నూశాడు పాపడు.

సుండు నాయకుల పక్క జొంతుంది ఆ ముడిసిని కూసి. ఆ ముడిసి మాట్టాడకుండా వొచ్చి లంబాడికొట్టుకాడ ఆగింది.

"యీ కొట్టుమీన కూకుంటే ఎవురేం అనరుగా?" అండా మనిసి కొట్టు అరుగు ఎక్కుతా.

"కూసుని సూత్తే అదే తెల్సుద్ది" అన్నాడు పాపడు ఆ ముడిసిని యిడిశ కుండా. అటనే సూస్తా. గొబ్బిరి పీసు పోయలు దీసినట్టు ఆ ముడిసి జుట్టు అట్టుం డదే యనుకుండాడు పాపడు.

సన్నగా తీగకి మల్లే వొంగిపోయిన ఆ ముడిసి సల్లగా ఆ కొట్టు మూలకిసేరి గలగల మంటూ ఏందో సంచీకి మల్లే దింపుకుని ఆడే నక్కి కూకుండది.

"ఏవూరేం?" అన్నాడు పాపడు కొట్టు మూలకి సూస్తా.

"ఏవూరయితే ఏం బాబూ యింత అడుక్కుదింటానికి?" అంది ఆ ముడిసి.

"చరేలే! అయితే అడుక్కుదింటాని కన్న మాట నువు యీడకి సేరింది - అయితే చరేలే! అన్నాడు పాపడు.

"ఏం బాబూ అట్టంటావూ? నాబోటోరికి యాణ్ణోకాడ అడుక్కుదినకబోతే ఎట్ట గడుసుద్ది బాబూ?" అంది ఆ ముడిసి.

"బాదేంది బాబూ? యీడ యీ లంబాడి కొట్టుమీన బాబు లెవురయినా యిట్ట వొనుకుతా కూకుంటారెట్టా? యిప్పుడంటే అన్నావుగానీ తెల్లారి లెగిసినాక నన్ను బాబు గీ బనమాక. నీ పేరేందేం?" అన్నాడు పాపడు.

"జుత్తుపోలి" అంది జుత్తుపోలి.

"యిహోయిహో-మా బాగుందిలే" అంటా నవ్వుకుండాడు పాపడు.

మరసనాడు తెల్లారంగానే జుత్తుపోలి జోలి తగిలించుకుని ఓసేత్తో తాడుగట్టిన చీనా రేకుడబ్బా, యింకో సేత్తో కర్రా పట్టుకుని ఒంటెకి మల్లే మెడ జాపుకుంటా వూళ్ళోకి నడిసెల్లింది.

"తసరియ్య ఆడగూతురంటే అట్టుం డాల!" అనుకుండాడు పాపడు.

మరదేందో జుత్తుపోలిని ఆటే సూత్తుండ కొద్దీ పాపడికి కడుపులో ఏళ్లుబెట్టి కెలుకు తుండట్టయితుండది. అట్ట ఒంటెకి మల్లే పెతిదినం ఎల్లి ఆడీడ ఏం గిరుకొచ్చుద్దో ఏమో ఆ మూలకి సేరి మాట్టాడకుండా, సప్పుడికాకుండా కూకుని ఏందేందో సప్పు రిత్తున్నట్టుండది. అడుక్కుదినేదానికి అంత సాటు దేనికి? మీదబడి పీక్కుదింటారెట్టా? అడుక్కుని యింత దొరికితే తినేదీ లేకబోతే పస్తుపండుకు నేదీ, అంతే గాని అడుక్కుదినేవోరికాడ ఎవురన్నా గిరుకుదింటారెట్టా? మరియింగ నేంది యీ జుత్తుపోలి? అడుక్కుదింటానే తనని సీద రిచ్చుకుంటుండది. ఏ వూరదన్నా ఎల్లి అడుక్కుదింటే బాగుండు జుత్తుపోలి. వుండట్టుండి పాపడికి అనుమానం ఏసింది. జుత్తుపోలి తన మొగాన్ని వూళ్లో వోరికి మల్లే నే నూత్తుండదని - కడుపులో కెలికి నట్టయింది పాపడికి.

ఆ రేత్తిరి యీదురుగాల్తో వాన జల్లు పడ్తుండది వొనుకు పుట్టిస్తా. ఆ రోజంతా పొండుకున్న పాపడు లెగవలేదు. సీకటి పడ్డాక వొకటిరెండుసార్లు కళ్లు దెరిసి కొట్టు మూలకూత్తే జుత్తుపోలి అగుపించలా. ఆపైన మత్తులో వొళ్లు తెలవలేదు పాపడికి.

ఎంతరేత్తిరయిందో ఏమో - ఏందో సల్లగా తగిల్నట్టయింది పాపడికి. కళ్లు దెరిసి నూశాడు పాపడు. ఒక యిగ్రహం తన పక్కన కూకుని సల్లగా తాకుతుండది. ఒక్కపాలి పాపడి నోరు తడారిపోయింది.

"ఎవరూ-?" అన్నాడు పాపడు యినపడకుండా.

"నేనేలే జుత్తుపోలిని. ఘయ్యాళ ఏం తిన్లేదానువూ?" అంది జుత్తుపోలి.

నోటమాట రాటంలేదు పాపడికి. తన వొంటిమీన జుత్తుపోలిసెయి సల్లగా జివ్వు జివ్వులాగుతుండది!

"లెగు-నాకాడ పుల్సుముద్ద వుండది తిందువుగాని రా." పాపడి రెక్క పట్టుకుం డది జుత్తుపోలి.

తన ఒళ్లు ఎందుకో వొంగుతుండ దను కుండాడు పాపడు. తనని జుత్తుపోలి ఎత్తేసిం దనుకుండ పాపడు సీకట్లో జుత్తుపోలి మొగం కల్లి నూశాడు.

సల్లగా సెయిపట్టుకుని కొట్టుమూలకి నడి పిచ్చుకెల్లింది పాపణ్ణి జుత్తుపోలి.

★


ఉత్తమ శైవమత గ్రంథము

# పండితారాధ్యచరిత్ర

వెల రు 5-0-0 లు

ప్యాకింగిపోస్టేజి రూ. 1-4-0.

ఆంధ్ర గ్రంథమాల

పోస్టుబాక్సు 212, మదరాసు 1.